పలాస విద్యార్థికి డాక్టరేట్

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 11వ వార్డు చిన్న బ్రాహ్మణ వీధి కి చెందిన రోష్మిత పండాకు డాక్టరేట్ సాధించింది. పండా చిన్నతనం నుండి చదువులో చురుగ్గా ఉండేది. కాశీబుగ్గలో ప్రాథమిక విద్య పూర్తి చేసి ఆ తరువాత పై చదువులు చదువుతూ నేడు ఆంధ్ర యూనివర్సిటీ లో ప్రొఫెసర్ ఎస్ఎస్ వి ఎస్ రామకృష్ణ మార్గ దర్శకంలో డబ్ల్యూఆర్ఎఫ్ మోడల్ని ఉపయోగించి భారతదేశంపై ప్రాంతీయ వాతావరణ అనుకరణ" అనే అంశం పై ఈనెల 9న జరిగిన కాన్వకేషన్‌లో రోష్మిత పండా ఆంధ్రా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ స్నాతకోత్సవానికి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు బంధువులు ఆనందం వ్యక్తం చేశారు. రోష్మిత పండా స్థానిక కౌన్సిలర్ దుర్గా శంకర్ పండ కు చెల్లెలు అవుతారు.

జిల్లేడు ద్రావణం తయారుచేస్తున్న రైతులు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం గొలివివానిపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యం లో రైతులు వరి పంటకు జిల్లేడు ద్రావణాన్ని తయారు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీదేవి మాట్లాడుతూ వరి పంటలో వచ్చే పొటాష్ లోపానికి నివారణ చర్యగా ఈ జిల్లేడు ద్రావణాన్ని ఉపయోగిస్తారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో తెగుళు మరియు పోషక లోపాలకు ద్రావణాలను పిచికారి చేయడం వలన మంచి ఫలితాలు వస్తాయన్నారు. వీటి తయారీకి రైతులకు ఎటువంటి ఖర్చు కూడా ఉండదు తమ చుట్టూ దొరికే సహజ వనరులతో ఈ ద్రావణాలను తయారు చేసుకొని పంటలకు ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అయినా ధనుంజయ రావు, హరేరామ్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

విశాలాంధ్ర-రణస్థలం : శాఖా గ్రంథాలయంలో ప్రతి ఆదివారం జరిగే చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థులతో దినపత్రికల పఠనం, కథలను చదివించడం, కార్టూన్స్‌తో కూడినటువంటి మ్యాగజైన్లను చదివించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ ఒక వ్యక్తి విజేతగా మారాలంటే ఆవ్యక్తికి సమాజం పట్ల బాధ్యత, తల్లిదండ్రుల, గురువుల దగ్గర గౌరవం, చదువు పట్ల శ్రద్ధ తప్పనిసరిగా ఉండాలంటే ప్రతి ఒక్కరు పుస్తక పఠనంను అలవర్చుకొంటే ఎన్నో విజయాలను సాధించగలుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గణపతిరావుకు డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర-పలాస : పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయనిగా పని చేస్తున్న మూల గణపతిరావు కు ఆంధ్ర విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆచార్య వెలమల సిమ్మన్న, ఆచార్య జి.యోహాన్ బాబు పర్యవేక్షణలో "రామతీర్థ సాహిత్యం-పరిశీలన" అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జి.యం.అర్ సమక్షం లో వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి ఏయూ కాన్వకేషన్ హాల్లో శనివారం డాక్టరేట్ ప్రధానం అందుకున్నారు. ఈ సందర్భంగా పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.దాసరథి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : జె.సి.ఐ వారోత్సవాలు "జైత్ర"లో భాగంగా పరిసరాలను శుభ్రపర్చే కార్యక్రమాన్ని చేపట్టారు. బాహుదా నది పరివాహక ప్రాంతంలో స్నానాలు చేసే భక్తులు అక్కడే చెత్తలు వేస్తుండటంతో కాలుష్య నియంత్రణ కోసం జె.సి.ఐ ప్రతినిధులు అక్కడి చెత్తలు ఏరి, స్నానాలకు వచ్చే వారికి అవగాహన కల్పించారు. నీటిని పొదుపుగా వినిగించాలని, గోడలకు స్టిక్కర్లు అతికించరాదని కోరారు. ఈ కార్యక్రమంలో జె.సి.ఐ అధ్యక్ష కార్యదర్శులు స్వరూప్‌కుమార్, షణ్ముఖరావు, పూర్వ అధ్యక్షులు గోరు డిల్లేసు, జోన్ కోఆర్డినేటర్ నవీన్‌కుమార్, పవన్, ప్రేమ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

పసికందు కంటి వైద్యానికి యువత రూ. 38400 ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి గ్రామమంలో పసికందుకు కంటి వైద్యానికి సంతబొమ్మాళి యువత 38400 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. అనంతు.రుక్మిణి కి పుట్టిన పాపకి 3 నెలకె కళ్ళు కి సంబంధించిన వ్యాధి సోకింది. తల్లి రేణుక కొద్ది పాటి డబ్బులు తో శ్రీకాకుళం ప్రయివేటు కళ్ళు హాస్పిటల్‌లో చూపించగా, అక్కడ అవ్వదు అని చెప్పడంతో,, వైజాగ్ లో చూపించారు. అక్కడ కూడా నయం కాదు అనడం తో హైద్రాబాద్ తీసుకువెళితే అక్కడ కంటి ఆసుపత్రిలో చూపించారు. అక్కడి వైద్యులు నయం చేయవచ్చని చెప్పటంతో, అంత డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సంతబొమ్మాళి యువకులు సోషల్ మీడియా ద్వారా, పలు సంఘులు మరియు దాతలు నుంచి సేకరించారు. ఆర్థిక సహాయాన్ని పాప తల్లి రేణికకు 38400 రూపాయలు యువజన సేవా సంఘం ప్రతినిధులు అట్టాడ.సాయికుమార్, సర్పంచ్ ప్రతినిధి అప్పారావు, గాయిత్రీ మల్లేష్, దేవా, శశి, ధను, భగవాన్, తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ, దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

చట్టం ఎవరికీ చుట్టం కాదు : చంద్రబాబు ఆర్థిక నేరస్థుడు

మందస ఎంపీపీ డొక్కరి దానయ్య

విశాలాంధ్ర-మందస : చట్టం ఎవరికి చుట్టం కాదని, వ్యవస్థలను మేనేజ్ చేసే చంద్రబాబుకు ఈ విషయం ఇప్పటికే అర్థమయి ఉంటుందని మందస ఎంపిపి డొక్కరి.దానయ్య ఘాటుగా విమర్శించారు. ఆదివారం మందస లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఘోరమైన ఆర్థిక నేరస్థుడని,ఎమ్మెల్యేగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించేటప్పుడు ఆయనకు అంత ఆస్తి లేదని, కానీ నేడు ఈ రాష్ట్రంలో ఉన్న అత్యంత కుబేరుల జాబితాలోకి చంద్రబాబు చేరారని,ఇంత ఆస్తి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఒక్క స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్ లోనే కాకుండా మరెన్నో స్కామ్ లు చంద్రబాబు చేశారని ఆరోపించారు. చంద్రబాబు అరెస్టుతో రాష్ట్ర ప్రజలు ఆనందపడుతున్నారన్నారు. దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ నిజ నిజాలు తెలుసుకోకుండా చంద్రబాబుకు వత్తాసు పలకడం సరికాదన్నారు. ఒక ఆర్థిక నేరస్తుడిని ఏ విధంగా పవన్ కళ్యాణ్ సమర్థిస్తున్నారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చంద్రబాబు నాయుడును గుడ్డిగా నమ్మకుండా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హితవు పలికారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన చంద్రబాబుపై పూర్తిస్థాయి విచారణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా కార్యదర్శి దల్లి.జానకి రావు, మండల పార్టీ అధ్యక్షులు అగ్గున్న. సూర్యరావు, వైస్ ఎంపీపీ సిర ప్రసాద్, మండల సచివాలయాల కన్వీనర్ చింతాడ గణపతి, మందస సర్పంచ్ సిహెచ్ యల్లమ్మ లక్ష్మణరావు,ఎంపీటీసీలు కంచి బెహరా, దువ్వు జగదీష్, సీనియర్ వైసీపీ నాయకులు గిన్ని. తిరుపతిరెడ్డి, వైసిపి మందస పట్టణ అధ్యక్షులు సిందిరి.జగన్, నాగేశ్వర బృందావన్, గున్న రమణ, ,ఎస్.నీలకంఠం, బుడకల.రవి, మోహనరావు, ఢిల్లీ రావు,హరి, కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి తూట్లు

ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి : ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బెందాలం అశోక్ మండిపడ్డారు. ఈమేరకు ఆదివారం మండలంలోని ఎమ్మెల్యే అశోక్ క్యాంపు కార్యాలయం రామయ్యపుట్టుగ గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ నివాసం వద్ద చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే బెందాలం అశోక్ నిరసన తెలియజేసేందుకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కవిటి, ఇచ్ఛాపురం రూరల్ ఎస్ఐలు కే రాము, రమేష్ పోలీస్ సిబ్బందితో కలిసి ర్యాలీలకు అనుమతి లేదంటూ ఎమ్మెల్యే అశోక్ నియోజకవర్గం తెలుగుదేశం నాయకులను, కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రోడ్డుపై ఎమ్మెల్యే అశోక్ బైఠాయించి తన నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులు విలువలు తుంగలో తొక్కి అపహేలన చేస్తున్నారని మండిపడ్డారు. నంద్యాలలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ాను సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని, చంద్రబాబును నిర్దోషిగా విడిచి పెట్టేంత వరకు నిరాహార దీక్ష చేపడుతామని అన్నారు. ఈ సందర్భంగా తమ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెదేపాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షలో గొండు శంకర్

చంద్రబాబునాయుడును విడుదల చేయాలని డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ టిడిపి యువ నాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచ్ ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ ఆమరణ నిరాహార దీక్షలో కూర్చున్నారు. చంద్రబాబునాయుడు అరెస్టును వ్యతిరేకిస్తూ శాంతియుతంగా ఆమరణ దీక్ష చేపట్టేందుకు వెళ్ళనివ్వకుండా పోలీసులు గృహ నిర్బంధం చేశారు. దీంతో గొండు శంకర్ తన నివాసంలోనే శాంతియుత మార్గంలో ఆమరణ నిరాహార దీక్షలో కూర్చున్నారు. వైసిపి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు కు వస్తున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక అక్రమ అరెస్టుకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు వైసిపి నాయకులు చెప్పినట్లే నడుచుకుంటున్నారని హెచ్చరించారు. చంద్రబాబు నాయుడును భేషరతుగా విడుదల చేసే వరకు నిరాహార దీక్షలోనే ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గారా మండలం, రూరల్ మండలం, టౌన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హస్తకళలను ప్రోత్సహించండి

పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు

విశాలాంధ్ర-పలాస: హస్తకళలను ప్రోత్సహించి చేనేత వృత్తి కార్మికులను ఆదుకోవాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. ఆదివారం కాశీబుగ్గ ఆంధ్రాబ్యాంక్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఆలిండియా క్రాఫ్ట్ బజారును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వస్తువులు, ఉత్పత్తి, ధరలకు వినియోగదారులకు ఇక్కడ సరసమైన ధరలకు లభించే అవకాశముందన్నారు. వృత్తి కళాకారులకు ముఖ్యంగా చేనేత, హస్తకళ, ఉత్పత్తిదారులకు ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ఆలిండియా క్రాఫ్ట్ బజారు పేరుతో దేశంలో వివిధ ప్రాంతాల్లో లభ్యమయ్యే హస్తకళ వస్తువులను ఒక చోటకు చేర్చి ప్రదర్శించడం, విక్రయించడం గొప్ప విశేషమన్నారు. పలాస కాశీబుగ్గ పట్టణాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. విశాఖ ఆర్టీసియన్స్ దవలప్‌మెంటు సొసైటీ అధ్యక్షులు మహ్మద్ నసీమ్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో హైదరాబాద్ మంచి ముత్యాలు, కలంకార పెయింట్స్, మార్బుల్ బొమ్మలు, బ్లాక్ మెటల్, అగరవత్తులు, ఎటికొప్పాక బొమ్మలు, జీట్స్ జ్యూవెలరీ, కార్పెట్, రాజస్థాన్ బెడ్‌షీట్స్, బెంగాలి కాటన్ చీరలు, కాటన్ డ్రస్స్ మెటీరియల్, మైసూరి రోజువుడ్, టెరకోట్ డోర్‌కర్టెన్స్, కలంకారి డ్రస్స్ మెటీరియల్స్, నైటీలు, బ్యాగులు వంటి ఎన్నో రకాల వస్తువులు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయని, ప్రతి రోజు ఉదయం 10 నుంచి రాత్రి 9గంటల వరకు నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనను తిలకించి చేనేత వృత్తికళాకారులను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్లు బొర క్రిష్ణారావు, మీసాల సురేష్‌బాబు, దీసమ్, సలీంలు పాల్గొన్నారు.

బాధిత కుటుంభానికి చేయూత

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఇటీవల బెల్లుపడ త్రినాద్ పేటకు చెందిన గంజి లక్ష్మీ ఇళ్ళు ప్రమాదవశాత్తు కాలిపోవడంతో ఆ కుటుంభం దిక్కుతోచని స్థితిలో స్థానిక మహిళా సంఘాలు చేయూత అందించాయి. విషయం తెలుసుకున్న మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి స్పందించి బాధిత కుటుంభాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబ పరిస్థితిని వార్డులో మహిళా సంఘాలకు వివరించగా, 12,13 వార్డులకు చెందిన జై గణేష్, ధరణి, శ్రీ లక్ష్మీ నరసింహ మహిళా సంఘాలు బాధిత కుటుంభం కోసం 170కిలోల బియ్యం, 2కేజీల కాయగూరలు, 4000 రూపాయలు సేకరించి సహాయాన్ని అందించారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుపై న్యాయ వ్యవస్థ స్పందించాలి

- చంద్రబాబును విడిపించాలని కోరుతూ రిలే నిరాహార దీక్ష చేపట్టిన కలిశెట్టి
- ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి, దీక్ష ఆరంభించిన కలిశెట్టి

విశాలాంధ్ర-రణస్థలం: సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా కొనసాగిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నీతికి, నిజాయితీకి మారుపేరని, ఆయా వ్యవస్థల్లో అవినీతిని రూపుమాపిన వ్యక్తిగా ఆయనకు ప్రపంచ స్థాయిలో మంచి పేరు ఉందని, అటువంటి వ్యక్తి అవినీతికి పాల్పడ్డారని అభియోగంతో అరెస్టు చేయడం తీరని అన్యాయమని తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర శిక్షణ తరగతు శిబిరం మాజీ డైరెక్టర్, ఎచెర్ల అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఆదివారం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ, ఎచెర్ల అసెంబ్లీ నియోజకవర్గం నలుమూలల నుంచి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి రణస్థలం లోని తన స్వగృహం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ ముఖ్యంగా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై న్యాయ వ్యవస్థ తీవ్రంగా స్పందించాలని అభ్యర్థించారు. తక్షణమే చంద్రబాబు నాయుడుని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడుని కక్షపూరితంగానే పోలీసులు అరెస్ట్ చేశారని ఆరోపించారు. సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా పదవిబాధ్యతలను పూర్తిచేసిన చంద్రబాబు నాయుడు మచ్చలేని మంచి నాయకుడని స్పష్టం చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాలను తన మేధాశక్తితో అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదని అన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర పర్యటనలో ఉన్నారని, ఆయన సభలకు తరలి వస్తున్న ఆశేష జనాన్ని చూసి ఓర్వలేక, అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన పాదయాత్రను పూర్తి చేయకుండా మధ్యలోనే ఆపించేందుకు కుట్రలు పన్నడం నేపథ్యంలోనే చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేశారని ఆరోపించారు. తనను ఉదయం 6 గంటల నుంచి పోలీసులు గృహ నిర్బంధం చేశారని, కనుకనే తమ తెలుగుదేశం పార్టీకి చెందిననాయకులు, కార్యకర్తలతో కలిసి తన ఇంటి వద్ద శాంతియుతంగా నిరాహార దీక్షలను చేపట్టడం జరిగిందని తెలిపారు.

విద్యా వాలంటీర్ల పారితోషికం పెంచాలి

ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దోళాయి

విశాలాంధ్ర-కవిటి: ఉత్కళ సమ్మిళని ద్వారా నియమించ బడిన130 మంది విద్యా వలంటీర్ల పారితోషికం 3 వేల నుండి 5 వేల రూపాయలకు పెంచాలని ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దోళాయి కోరారు. ఈ మేరకు ఆదివారం భువనేశ్వర్ లో గల స్వర్గీయ మాజీ స్పికర్ సూర్యనారాయణ పాత్రో స్వగృహంలో ఒడియా లింగ్విస్టిక్ మైనార్టీ సంఘం, ఆపోటా ప్రతినిధులు సూర్యనారాయణ పాత్రో చిత్ర పటానికి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా స్వర్గీయ సూర్యనారాయణ పాత్రో ఆంధ్రప్రదేశ్ ఒడియా విద్యా పరమైన సమస్యలు ఒడిశా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలు తీర్చడంలో చేసిన కృషిని ఒడియా లింగ్విస్టిక్ మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాఢీ కోనియాడారు.అలాగే భువనేశ్వర్లో ఉత్కళ సమ్మిళని రాష్ట్ర అధ్యక్షుడు డా.అద్వైత కుమార్ పాత్రో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్ర కుమార్ మిశ్ర తో ఒడియా లింగ్విస్టిక్ మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాఢి కలిసి ఒడియా పాఠశాలలకు టీచింగ్ లెర్నింగ్ మెటిరియాల్, లైబ్రరీ బుక్స్ అందించాలని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో ఒడియా భాష సంస్కృతి ఉన్నతికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్కళ సమ్మిళని అధ్యక్షుడు మాట్లాడుతూ ఉత్కళ సమ్మిళని విద్యా వలంటీర్ల జీతాలు పెంచడానికి, ఒడియా టీచింగ్ లెర్నింగ్ మెటిరియల్ లైబ్రరీ బుక్స్ పంపిణీకి ప్రభుత్వానికి ప్రొపోజల్ పంపిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల పిల్లల కొరకు ఐదు వేల మధు బోర్ణబోధ ఒడియా పుస్తకాలు ఒడియా డి.ఐ. దుర్గాప్రసాద్ చౌధురీకి అందించారు. ఈ సందర్భంగా ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దోళాయి మాట్లాడుతూ 130 మంది విద్యా వలంటీర్లను నియమించి ఉపాధ్యాయుల కొరతను తీర్చిన ఒడిశా ప్రభుత్వానికి ఉత్కళ సమ్మిళని అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒడియా లింగ్విస్టిక్ మైనార్టీ సంంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాఢీ, ఒడియా డి.ఐ. దుర్గా ప్రసాద్ చౌధురీ, ఇచ్ఛా పురం బాపుజి పాఠాగార్ అధ్యక్షుడు రఘునాథ్ గౌడ, ఉత్కళ సమ్మిళని సుపర్వైజర్లు ప్రదోష త్రిపాఠీ, విద్యాధర బెహెరా తదితరులు పాల్గొన్నారు.

అరసవెల్లి వసతి గృహం గది నిర్మాణానికి వితరణ

రూ.2.50 లక్షలు నగదును సురు శంకర్‌రావు కుటుంబ సభ్యులు ఈవోకి అందజేత

విశాలాంధ్ర-అరసవల్లి: నగరానికి చెందిన సూరు శంకర్రావు వారి తల్లిదండ్రులు సూరు సత్యనారాయణ, దమయంతమ్మ దంపతుల జ్ఞాపకార్థం అరసవెల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారి దేవాలయం వసతి గృహం గది నిర్మాణానికి ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం సూరు శంకర్రావు, అరుణ జ్యోతి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి అరసవెల్లి సూర్యనారాయణ స్వామివారి వసతి గృహం గది నిర్మాణానికి తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. రూ.2.50 లక్షలు నగదును ఆలయ ఈవో వి హరిసూర్య ప్రకాష్, ఆలయ ప్రధానర్చకులు ఇప్పిలి శంకర్ శర్మ లకు వారు అందజేశారు. తొలిత వారు స్వామివారిని దర్శించుకుని దర్శించుకున్నారు. అనంతరం వీరికి ఆలయ అనివెట్టి మండపంలో ఆలయ అర్చకులు స్వామివారి ఆశీర్వచనాలను, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, వరం హీరో సెంటర్ అధినేత అంధవరపు ప్రసాద్, అరసవెల్లి ఆలయ పాలకమండలి సభ్యులు మండవల్లి రవి, శంకర్రావు కుటుంబ సభ్యులు సూరు రాఘవేంద్ర స్వామి, డోకి ప్రశాంతి గౌతమ్, తంగుడు ప్రవీణా, వంశీ, సూరు అనంతరావు, భాస్కరరావు, గోవిందరాజులు, సతీష్, శ్రీనివాస్, సాయి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా... ఉల్లాసంగా : జిల్లా తైక్వాండో పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : 13వ జిల్లా స్థాయి పోటీలు స్థానికి బాలుర డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో గల సిల్వర్ జూబ్లీ ఆడిటోరియంలో ఆదివారం ఉల్లాసంగా... ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కెఎన్ఎస్వీ ప్రసాద్(హారికా ప్రసాద్) మాట్లాడుతూ క్రీడలు మానశిక స్థైర్యం, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే విధంగా మార్షల్ ఆర్ట్స్ క్రీడ ఎంతగానో దోహదపడాయని, దేశానికి గుర్తింపు రావాలన్నా ఒక క్రీడాకారుడు వలనే సాధ్యమవుతుందని అన్నారు. అలాగే ఒలింపింగ్ గుర్తింపు ఉన్న క్రీడలు నేర్చుకోవడం వలన చదువుతోపాటు క్రీడాకారులు సంపాదించిన ధృవపత్రాలతో ఉద్యోగ అర్హతలు పొందే అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. తన వంతుగా ఏ సహాయం కావాలన్నా, తాను చేయడానికి ఎళ్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథి గేదెల ఇందిరా ప్రసాద్ మాట్లాడుతూ దాదాపుగా 25 సంవత్సరాల నుంచి ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ప్రతీ రోజు క్రమం తప్పకుండా శిక్షణ ఇస్తూ జిల్లాస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు సిక్కోలు పేరును ఇనుమడింపజేసిన శిక్షకులకు ధన్యవాదాలు తెలుపుతూ ఆరోగ్యం కావాలంటే ప్రతీ ఒక్కరికి క్రీడలు చాలా అవసరమని సూచించారు. తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు మాట్లాడుతూ న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి పోటీలు నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి వివిధ విభాగాల్లో సుమారు 180 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, జిల్లా స్థాయిలో బంగార పతకాలు సాధించిన వారు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణతో నేర్చుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి జిల్లా ఒలింపింక్ అసోసియేషన్ ముఖ్యసలహాదారు సుందరరావు మాస్టర్, హారికా ప్రసాద్ పాల్గొని వారి చేతుల మీదుగా, గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాన్న రాము, కె సాయి వాసు, సెయింట్ పాల్ స్కూల్ ప్రిన్సిపాల్ నారాయణరావు, సనవల నర్సింహులు, రెడ్డి శివకుమార్, కురిటి తారకరామ, తైక్వాండో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అక్కివరం గ్రామ సంఘ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-ఆమదాలవలస: మహిళా స్వయం శక్తి సంఘాలతో ఏర్పాటు అయిన అక్కివరం పంచాయతీలో గల, తోటోడ 2 మహిళా పరస్పర సహాయ సహకార గ్రామ సంఘం 1995 చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తమ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం కార్యాలయాన్ని మండల మహిళా సమాఖ్య కోశాధికారి రేణుకా మొహరాన్ ఆధ్వర్యంలో నూతనంగా జరిగిన ఉప ఎన్నికలలో సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన గురువుబెల్లి జయలక్ష్మి ప్రారంభించి మహిళలకు అప్పగించారు. ఈ గ్రామ సంఘంలో 41 స్వయం శక్తి సంఘాలలో 465 మంది సభ్యులుగా ఉన్నారు. ఇందులో 36 సంఘాలు ఏగ్రేడ్ లోనూ, 4 సంఘాలు బి గ్రేడ్ లోనూ, 1 సంఘం సీ గ్రేడ్ లోనూ ఉన్నాయి. ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ, ప్రస్తుతం శత శాతం తీసుకొన్న రుణాలను రీపేమెంట్ చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకొని, అర్హులంతా సద్వినియోగం చేసుకుంటున్నారు. మండలంలోగల అందరు సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు అంతా తమ పంచా యితీలో గల గ్రామైఖ్య సంఘాల మహిళలకు సమావేశాల నిర్వహణకు, స్వంత కార్యాల యాలను ఏర్పాటు చేయించి, ప్రారంభిస్తు న్నందులకు వైయస్సార్ క్రాంతి పదం అసి స్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు కృతజ్ఞతలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు గురుగుబెల్లి నీలారావు, క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ, వి.వో.ఏ. రాజేశ్వరి తో పాటు, గ్రామ సంఘం ప్రతినిధులు ఎం రేణుక, బి.కుమారి, కె. అనురాధ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ స్వాతి పరిశోధనకు గుర్తింపు

ఏయూ స్నాతకోత్సవంలో అవార్డు ప్రదానం చేసిన వీసి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: శివాని కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న డాక్టర్ నాగేశ్వర స్వాతికి ఆంధ్ర యూనివర్సిటీ 2019 ఉత్తమ పరిశోధనకు అవార్డు లభించింది. ఈ మేరకు శనివారం యూనివర్సిటీ స్నాతకోత్సవంలో వైస్ ఛాన్సలర్ పి.వి.జి.డి.ప్రసాద్ రెడ్డి నుండి ప్రొఫెసర్ దేశరాజు వెంకట్రావు శతాబ్ది పూర్తి ఎండోమెంట్ ప్రైజ్ బహుకరించారు. 87,88,89.90. సంయుక్త స్నాత కోస్తావంలో ఈ గుర్తింపు లభించింది. ఫార్మసిటికల్ సైన్స్ విభాగంలో 2019 సంవత్సరానికి గానుఈ అవార్డు ను డాక్టర్ స్వాతికి ప్రకటించారు. ఆంధ్ర యూనివర్సిటీ ఫార్మసిటికల్ సైన్స్ విభాగంలోపరిశోధన విద్యార్థిగా, ప్రొఫెసర్ జి.గిరిజా శంకర్ మార్గ దర్శకత్వంలోఐదేళ్ల పరిశోధన చేశారు. 'కెమికల్ అండ్ బయోలాజికల్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ సెరాటియోపెప్టిడేస్ నోవల్ సోర్సెస్' అనే టైటిల్ను సబ్మిట్ చేసినందుకు 2019లో డాక్టరేట్ లభించింది .ఆమె పరిశోధించిన వ్యాసాలను అనేక ఇంటర్నేషనల్, నేషనల్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. నేషనల్ సెమినార్లో ఉత్తమ మౌఖి ప్రదర్శన కూడా లభించింది.

ఎమ్మెల్యేకు సంఘీభావం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి నిబంధనలు ఉల్లంఘించి అరెస్టు చేయడంపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు తీవ్ర నిరసన వ్యక్తం చేసాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌ను గృహ నిర్బంధానికి గురి చేయగా, అతని కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. దాంతో అతనికి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు నాయకులు మద్దత్తుగా నిలిచారు. ఆదివారం అతన్ని కలిసి అతనితో పాటే నిరసనలో పాల్గొని సంఘీభావం తెలిపారు. పట్టణ పార్టీ కార్యదర్శి నందిక జానకిరావు, బి.సి సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్, మాజీ ఎమ్పీపి దక్కత డిల్లీరావు, పార్లమెంటరీ నియోజకవర్గ మహిళా కార్యదర్శి ఆశి లీలారాణి, జిల్లా మైనార్టీ విభాగం ప్రతినిధి ఎమ్డీ జిలాని, సాలిన జగదీష్, పూనా సంతోష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా కామ్రేడ్ కుమార్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-పలాస: సనాతన ధర్మం బ్రాహ్మణుల సృష్టిని, బ్రాహ్మణులు సమాజంలో అన్ని వర్గాలను అణిచి ఉంచడానికి సృష్టించారని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. మండలంలోని లొత్తూరు పంచాయితీ పెద్ద గంతరు గ్రామంలో కుమారన్న, సీతారాముల 25వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఐ ఎఫ్ టి యు జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, అధ్యక్షతన జరిగిన సమావేశంలో వంకల మాధవరావు మాట్లాడుతూ సనాతన ధర్మమంటే ఏమిటి దాంట్లో అభివృద్ధికరమైన అంశాలు ఏమున్నాయని ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. సతీ సహగమనం స్త్రీలకు ఆస్తి హక్కులు ఉద్యోగాలు పంటి విషయాల్లో ఆనాడు ఎంతో మంది సంఘ సంస్కర్తలు పోరాడితే గాని వారికి ఇవన్నీ దక్కలేదన్నారు. ఆనాడు రాజా రామ్మోహన్ రాయ్ వీరేశలింగం పంతులు, కందుకూరి వంటి సంఘ సంస్కర్తలు పోరాటాల ఫలితంగా బ్రిటిష్ వారు దురాచారాలను నిషేధించారని గుర్తు చేశారు. కుమారన్న సమాజంలో జరుగుతున్న దోపిడీ, అసమానతలు ఆకలి కేకలు లేని ఒక నూతన రాజ్యం కావాలని ఆకాంక్షించారు. అందు కోసం మూడు దశాబ్దాలు అవిశ్రాంతంగా పోరాడారని గుర్తు చేశారు. ఆదివాసీల హక్కుల కొరకు నిరంతరం వారితో మమేకమై వారిని చైతన్యవంతులు చేశారన్నారు. 10 సెప్టెంబర్ 1998 పెదగంతరులో బూటకపు ఎన్ కౌంటర్ లో కుమారన్న, సీతారాములు అమరులయ్యారని గుర్తు చేశారు. వారి ఆశయాలు సాధించడం అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. అంతక ముందు అరుణోదయ కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ, ఏఐ కేఎంఎస్ జిల్లా నాయకులు బైరు కూర్మారావు, మామిడి భీమారావు, వంకల పాపయ్య అరుణోదయ జిల్లా కార్యదర్శి కే. సోమేశ్వరరావు ,మన్యం జిల్లా నాయకులు ఎం రాజు పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ ,ఎం తాతారావు పాల్గొన్నారు.

నడకతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషి జీవన శైలిలో మార్పులు వస్తున్నాయని, తెల్లవారు జాము నుండి రాత్రి నిద్రపోయే వరకు ఉరుకు, పరుగుల జీవితం, ఆహారపు అలవాట్లు మానసిక ఒత్తిడి మనిషి ఆరోగ్యాన్ని కబలిస్తున్నాయని ఈ తరుణంలో ప్రతీ ఒక్కరూ నడకతో ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు అవకాశం ఉందని వాకర్స్ ఇంటర్నేషనల్ 102 గవర్నర్ కర్రోతు సత్యం అన్నారు. ఆదివారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సూర్యా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నడక పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరైన వ్యాయామం లేకపోవడం, ఆహారపు విషయంలో సమయం పాటించకపోవటం,బయట చిరుతిళ్ళు వంటి కారణాలు వల్ల చిన్న వయసులోనే రోగాల బారిన పడుతున్నారని, ఈ పరిస్థితులు గ్రహించి దేశవ్యాప్తంగా వాకర్స్ క్లబ్స్ వెలిసాయని సత్యం అన్నారు. వ్యాయామాల్లో నడక అనేది తెలికిపాటి వ్యాయామం అని నడకతో అనేక రోగాల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు. నడక అనేది దివ్యఔషధం వంటిదని, గుండె పనితీరు క్రమబద్ధం చేయటంలో పాటు ఆరోగ్యం నిలకడగా ఉంచేందుకు దోహదపడుతుందన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సుమారు 1700 క్లబ్స్ ఉన్నాయని, ఐదు లక్షలమంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు వాకర్స్ సంస్థలు ఇతోధికమైన కృషి చేస్తున్నాయని చెప్పారు. స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు మాట్లాడుతూ... శ్రీకాకుళం నగరంలో ఉన్న వాకర్స్ క్లబ్స్ అన్నీ స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ శ్రీకాకుళం సాధనలో క్రియాశీలక పాత్ర పోసిస్తున్నాయని అన్నారు. సామాజిక సేవల్లో మిగిలిన స్వచ్ఛంద సంస్థలకు ధీటుగా వాకర్స్ సంస్థలు నిలవడం మనకెంతో గర్వకారణం అన్నారు. సూర్యా వాకర్స్ క్లబ్ చొరవ తీసుకుని నడక పోటీలు ఏర్పాటు చేసి నూతన చైతన్యాన్ని వాకర్స్ లో తీసికిరావటం పట్ల ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్లు గేదెల ఇందిరాప్రసాద్, గుడ్ల సత్యనారాయణ, కూన వెంకటరమణ మూర్తి,పి.జి.గుప్తా, సూర్యా వాకర్స్ క్లబ్ ప్రతినిధులు బెవర శ్రీరాములు, నలినీసుధాకర్, సురేశ్ పండా, అన్నెపు సత్యనారాయణ, చలం, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు బి.దేవీప్రసాద్, గోలీ సంతోష్, ఎస్.సంజీవరావు, వై.మోహన్, గోలీ ఉమామహేశ్వరరావు, మారుతీ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు కొంఖ్యాన మురళీ, జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధి నాగేశ్వర ఈశ్వరరావు, శ్రీకాకుళం నగరంలో ఉన్న వివిధ వాకర్స్ క్లబ్స్ ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు. నడక పోటీల్లో విజేతలకు వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ కె.సత్యం చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

చంద్రబాబు అక్రమ అరెస్టులను ఖండిస్తూ టిడిపి శ్రేణులు సత్యాగ్రహ దీక్ష

విశాలాంధ్ర-ఆమదాలవలస: టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం టిడిపి శ్రేణులు నిరసన సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ ఆ ప్రజా స్వామికిమని దీనిని అంతా ఖండించారు. టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు సంపతిరావు మురళీధర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు నూకరాజు ఆధ్వర్యంలో పొందూరు, సరు బుజ్జిలి, బూర్జ నిధులతోపాటు, క్యాడర్, శ్రేణులు, సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. చంద్రబాబుపై మోసపూరిత అభియోగాలు మోపి సిఐడి అక్రమ అరెస్టులకు పాల్పడింద ని విమర్శించారు. సైకో పోవాలి... సైకిల్ రావాలి, ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సీఎం జగన్ కళ్ళల్లో ఆనందం చూసేందుకు పోలీసులు ఖద్దరు చొక్కా నాయకుల లాగా వ్యవహరించి తెలుగుదేశం పార్టీ నాయకులను ఎక్కడి కక్కడ నిర్బంధించి దాడులు చేయడం అప్ ప్రజాస్వామిక విధానం కాదా అని ప్రశ్నించా రు. మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, మొదలవలస రమేష్, బోరా గోవిందరావు, తమ్మినేని చంద్రశేఖర్, భాస్కర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత, ఎన్ని శ్రీదేవి, బోయిన సునీత, సర్పంచులు గొండు రమణమూర్తి, సనపల చల్లం నాయుడు, సత్తిరాజు, బెండి రామ్మోహన్రావు, కంచరాను లోకేష్, తమ్మినేని అప్పల నాయుడు, నాలు గు మండలాల ఎంపీటీసీలు మాజీ ప్రజా ప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు.

పలాస: టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ అప్రజాస్వామిక మని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు



అన్నారు. చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ పలాస టిడిపి కార్యాలయంలో ఆదివారం టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరాహార దీక్షలు చేపట్టారు. వుచ్ వాంట్ జస్టిస్, అక్రమ అరెస్ట్లు ఖండించాలి అంటూ నినాదాల్నుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పై మోసపూరిత అభియోగాలు మోపి సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, లోడగల కామేశ్వరరావు, గాలి క్రిష్ణ రావు, గురిటి సూర్యనారాయణ, టి కిరణ్, చంద్రరావు, అంబటి క్రిష్ణ మూర్తి, నర్సింహులు, శశిభూషణరావు, వడ్డీ యాదగిరి, రాజశేఖర్, సంతోష్‌కుమార్, దుర్యోధన, చంద్రశేఖర్, జోగారావు, పాండురంగరావు, ప్రకాష్,కూర్మారావు, బి రాజు, టి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి రూ.90వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలంలోగల పొడుగుపాడు గ్రామానికి చెందిన తనతోపాటు చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు తిర్లంగి చిన్నారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం మేము ఉన్నాం.. మీకేమి కాదు అని తన తోటి స్నేహితులు కుటుంబానికి ధైర్యం చెప్పి రూ. 92వేలు ఆర్థిక సహాయం చేశారు. 1999-2000 విద్యా సంవత్సరం జర్జంగి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులందరూ తమ మిత్రుడు తిర్లంగి చిన్నారావు మరణవార్తవిని, ఆయన పిల్లల ఉన్నత చదువుల నిమిత్తం రూ. 92వేలు ఆర్థిక సహాయం అందించి, ఆ కుటుంబానికి మేము ఉన్నామని ధైర్యం చెప్పారు. చిన్నారావు మిత్రులు చేసిన సహాయంకు పొడుగుపాడు గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన చిన్ననాటి మిత్రులు గొండు నారాయణరావు, చాప ఉషారాణి, కోన కోటేశ్వరరావు, పేడాడ మోహన్ రావు, చాప అప్పలనాయుడు, మెట్ట వాసుదేవరావు, గంగిట్ల మోహన్ రావు పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియ భవన నిర్మాణంనకు భూమి పూజ

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని జగతి పంచాయతీ లో అగ్నికుల క్షత్రియ భవన నిర్మాణంనకు స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం కల్పిస్తూ పరిపాలన సాగిస్తున్నారని అన్నారు.పంచాయితీ నిధులు వెచ్చించి పది లక్షల రూపాయలు అగ్నికుల క్షత్రియ సంఘ భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి ఈ సి కన్వీనర్ బావన రవి, పొల్లయి మన్మధ రావు,పూడి మౌర్య సారథి, అగ్నికుల క్షత్రియ కుల నాయుడు పులకల వాసు, పెద్దలు, పొల్లయి ఈశ్వరరావు, పులకల పాగర్, పొల్లయి కేశవరావు, పొల్లయి కేదారి, పులకల నారాయణ, పి సరోజిని తదితరులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు లేని సంత

విశాలలాంధ్ర-జలుమూరు: జలుమూరు కోటబొమ్మాళి మండల సరి హద్దులో నారాయణవలస సంతకు కనీస సౌకర్యాలు లేవని పలువురు వ్యాపారులు ఆందోళన వ్యక్తపరి చారు. ప్రభుత్వానికి లక్షలు లాభదా యకం చేకూర్చే ఈ సంతలో వ్యాపా రం చేసే వారికి కనీసం రేకు షెడ్డు లేదని తాగునీరు సౌకర్యం లేదని చిన్నపాటి వర్షం కురిస్తే సంతలో కాలు పెట్టలేమని చెరువు తలపించే విధంగా నీరే చూసినా నీరేకనిపిస్తుం దని జిల్లా నలుమూలల నుండి వచ్చే చిన్న పెద్ద వ్యాపారులు పెదవి విరుస్తునారు, సంతపాడే గుత్తేదారుని వద్ద సమస్యలపై ప్రస్తావించగా లక్షలు తీసుకునే అధికారి యంత్రాంగం సంతను పర్యవేక్షించి ఇక్కడ వ్యాపారులు ఇతరుల సమస్యలు చూస్తే వారికే అర్థమవుతుందని గుత్తేదారులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి సంతలో సౌకర్యాలు కల్పించాలని కోరారు.

మా ఉద్యోగం ఇలానే ఉంటుంది...!

- సచివాలయ సిబ్బంది తీరు మారదా,,,?

విశాలాంధ్ర-ఆమదాలవలస: బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించే దిశగా వైసీపీ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ముఖ్యమంత్రి మానస పుత్రిక అయిన గ్రామీణ సచివాలయాల వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశంతో వ్యవస్థను నెలకొల్పారు. అక్కడ ఉద్యోగుల వ్యవహార తీరు లబ్ధిదారులకు ఆశ్చర్యాన్ని కలిగించేదిగా ఉంది. పనిపై వెళ్లిన వారికి వారి ముచ్చట్లే తప్ప వీరి పని పట్టదని పలువురు లబ్ధిదారులు అంటున్నారు. అమ్మో సచివాలయం అనే స్థాయికి వారి వ్యవహార శైలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విధానంలో మార్పులు రావాలని లబ్ధిదారు కోరుకుంటున్నాడు. అన్ని విభాగాలకు ఉద్యోగులను నియమించి వ్యవస్థను బలోపేతం చేశారు. అందులో భాగంగానే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో వాటికి కార్యాలయ నిర్మాణం కోసం సుమారు 40 లక్షల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) ద్వారా నిధులు మంజూరు చేసి ఆధునిక హంగులతో నిర్మాణం చేపట్టారు. దీనిని శనివారం శాసన సభాపతి తమ్మినేని సీతారాం ప్రారంభించారు. అలాగే ఒక్కొక్క శాఖకు నియమించిన ఉద్యోగిని వారికి కేటాయించిన సీట్లలో పండితుల వేదమంత్రాల నడుమ ఆశీనులను చేశారు. వారికి కేటాయించిన సీట్లు నుంచి విధులు నిర్వహించాలని, పారదర్శకంగా ఉండాలని ఆశీర్వదించారు. ఇది ఎలా ఉండగా సచివాలయ ఉద్యోగులు వారికి కేటాయించిన సీట్లలోనే కాకుండా కనీస జ్ఞానం లేని వారిలా వారి ముందుండే టేబుళ్ళు పై కూర్చుని వికటాట్టహాసం చేస్తూ కనీస గౌరవ మర్యాదలు మరచే వ్యవహరించిన తీరు పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. వ్యవస్థ మొదలైనప్పటి నుంచి కొంతమంది ఉద్యోగుల తీరు, వ్యవహార శైలి, లబ్ధిదారుల పట్ల వ్యవహరించే తీరుపై ఇప్పటికే పలు విమర్శలు ఉన్నాయి. ఉద్యోగుల నియమ నిబంధనలు అవహేళన చేసే విధంగా ఉద్యోగుల వ్యవహార శైలి ఉందని ఈ తీరును ఉన్నతాధికారులు మార్చవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక సచివాలయ ఉద్యోగులు ఈ రకంగా వ్యవహరించడంపై పోలో అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. శాసనసభాపతి తమ్మినేని సీతారాం స్వగ్రామంలోని ఇటువంటి పరిస్థితి ఉంటే మిగిలిన సచివాలయాల తీరు ఏ విధంగా ఉంటుందోనని పలువురు ముక్కున వేలు వేసుకుంటున్నారు. కొందరు లబ్ధిదారులు స్థానిక సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాంకు వీరి వ్యవహార శైలిని వివరించనున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సచివాలయ వ్యవస్థ పనితీరును మెరుగుపరిచి గ్రామీణ లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

సనాతన ధర్మమే శ్రేష్టమైనది

విశాలాంధ్ర-పోలాకి: సృష్టిలో అన్ని ధర్మాల కంటే సనాతన ధర్మమే శ్రేష్టమైందని ఆధ్యాత్మికవేత్త శ్రీ మాలల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండలంలో గల చింతాడ పేటలో ఉన్న శ్రీ రామయోగి ఆశ్రమం ప్రాంగణంలో భక్తుల నిద్దేశించి మాట్లాడారు. ఆశ్రమ అధ్యక్షులు చింతాడ విశ్వనాథం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విశ్వవ్యాప్తి శాంతి మేలుకొలుపుటకు సనాతన ధర్మమే మార్గమని ఆ దిశగా ప్రపంచం చూస్తున్నట్లు తెలిపారు. ఇటీవల సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అనంతరం అధ్యక్షులు బమ్మిడి విశ్వనాథం మాట్లాడుతూ సృష్టి ధర్మం కాపాడుటకు వ్యక్తి సన్మార్గం వైపు పయనించుటకు శాంతి సౌభాగత్వం నెలకొల్పుటకు సనాతన ధర్మమే ముఖ్య ఆధారమని అన్నారు. కార్యక్రమంలో ఒడిశా గోపాలస్వామి గోవిందరావు అనంతరావు రామకృష్ణ శాంతారావు మోహనరావుపలు గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.